


TELANGANA CAPITAL NEWS
తెలంగాణ
క్యాపిటల్
శనివారం 20.12.2025






# అంబరాన్నంటిన అల్ఫోర్స్ ఇమ్మెన్స్

## విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కల్పించాలి

## చదువుల్లో విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలి

## కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## తల్లిదండ్రులు ఏర్పరచిన లక్ష్యాలను చేరుకోవాలి

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి నైతిక విలువల పట్ల అవగాహన కల్పించాలని, చదువులో విజయం సాధించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించడమే కాకుండా అత్యుత్తమ జీవితాన్ని కొనసాగించగలుగుతామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఆకాశమే హద్దుగా ఇమ్మెన్స్ పేరుతో నిర్వహించినటువంటి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించి విద్యార్థులందరికీ శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చక్కటి ప్రణాళికలను రూపొందించి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ చదువులో రాణించి ఉత్తమ స్థానాలలో స్థిరపడాలని మరియు తల్లిదండ్రుల ఆశాయలకు అనుగుణంగా కృషి చేయాలని వారు సూచించారు. చిన్నతనం నుండి చదువు పట్ల మక్కువ పెంచుకొని సమాజంలో ఏదో ఒక అద్భుతమైన స్థానంలో స్థిరపడాలని కోరికను దృఢపరుచుకొని నేడు మన కరీంనగర్ జిల్లాకు కలెక్టర్ గా వ్యవహరిస్తున్నాని చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లల యొక్క కార్యకలాపాలను పరిశీలించాలని మరియు తగిన సందర్భాలలో సలహాలు ఇవ్వాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతో పాటు పలు నైతిక విలువలను పట్ల విస్తృతంగా అవగాహన కల్పించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికై నరేందర్ రెడ్డి గారు చేస్తున్నటువంటి కృషి చాలా స్ఫూర్తిదాయకమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అల్ఫోర్స్ విద్యా సంస్థలు ముందంజలో నిలుస్తున్నాయని కొనియాడారు.






## విద్యార్థులు చదువుల్లో పట్టు సాధించాలి

విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సాధన చేయడమే కాకుండా వాటిలో పట్టు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు ఏర్పరిచిన లక్ష్యాలను సాధించాలని కోరారు. సమయాన్ని వృధా చేయకుండా ప్రణాళికల రూపొందించుకొని లక్ష్యం వైపు పయనించాలని వారు చెప్పారు. ఇటీవల కాలంలో మన దేశంలోనే పలు ప్రాంతాల్లో సందర్శించిన ఫుట్బాల్ దిగజం మెస్సిలాంటి క్రేజీ ను సంపాదించుకోవాలని చెప్పారు. మన కలెక్టర్ పమేల సత్పతి మీకు గొప్ప స్ఫూర్తి మరియు మార్గదర్శకమని ప్రశంసించారు. నేటి కాలంలో విద్యార్థులకు నైతిక విలువల చాలా అవసరమని మరియు వాటి ద్వారానే విద్యార్థులకు ఖ్యాతి వస్తుందని చెప్పారు. విద్యాసంస్థల ఆరంభం నాటి నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విజయం సాధించే విధంగా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. విద్యా సంస్థల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి మరియు ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు మన దేశ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయి. కలెక్టర్ బయోపిక్ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. మార్గదర్శకంగా కొనసాగింది. పలు నృత్యాలు శివతాండవం, శ్రీకృష్ణుని మాయాలీలలు, మహిషాసురమర్దిని మహత్యం, మరాఠా రాజు శివాజీ జీవిత చరిత్ర, స్వాతంత్ర ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన తనాజీ, అపూర్వమైన కథక్ రామలీల, హనుమాన్ చాలీసా విశిష్టత, చారిత్రాత్మక ఆపరేషన్ సింధూర్, పల్లె వాతావరణం తలపించిన పల్లె అందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ పరీక్షల్లో మరియు క్రీడల పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. అత్యంత వేడుకగా నిర్వహించినటువంటి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

